విషయము నెం• 257 ఆర్•సి•నెం•423/79/ఏఫ్4

విషయము: భూ అదిగ్రహణము - వుడా - వాల్తేరు క్లబ్బు భూములు - టిస్•నంబరు 1012/2 ఎ•2•37427 చ•అడుగులు - నష్టపరిహారము ముందుగా చెల్లించుట గురించి - రాటిఫికేషను•

....

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ తీర్మానం నెం•2, తే•17•1•83దీ ప్రకారం ఈ క్రింద తెల్పిన వాల్తేరు క్లబ్బు భూములను ప్రైవేటు నెగోషియేషను ద్వారా చదరపు గజమునకు రూ•90/- వంతున భూ అధిగ్రహణము చేయుడమ్మైనది•

| | | |
|---|---|---|
| 1) టిస్•నం•1012/2 | .. | ఎ•2•37427 చ•అ• |
| 2) టిస్•నం•1018/ఏ2 2ఏ2 | .. | ఎ•4•37281 చ•అ• |
| మొత్తం | .. | ఎ•7•31148 చ•అ• |

ఆ విధముగా వాల్తేరు క్లబ్బుతో ఒక ఎగ్రిమెంటు కుదుర్చుకొని, టిస్ నం•1018/2ఎ2లో గల ఎ•4•37281 చ•అడుగుల భూమికి పూర్తి నష్టపరిహారము (చ•గ•నకు రూ•90/-వంతున) రూ•21,15,210/-లు చెల్లించి సదరు భూమిని జనవరి 1983వ సంవత్సరములో స్వాధీనము చేసుకొనుట జరిగినది మరియు టిస్•నంబరు 1012/2 లో గల ఎ•2•37427 చ•అ• భూమికి 80 శాతం నష్ట పరిహారము రూ•7,97,328/-లు చెల్లించడమ్మైనది• సదరు భూమిని కూడా నగరాభివృద్ధి సంస్థ స్వాధీనము చేసుకొనడమ్మైనది•

తర్వాత వుడా తమ తీర్మానం నంబరు 150, తే•25•2•92దీ ద్వారా గవర్నమెంటు మరియు యు•ఎల్•సి• డిపార్టుమెంటు నుంచి, తగు ఆదేశములు వచ్చిన పిదప కన్సెంటు ఎవార్డు పాస్ చేయమని తీర్మానించినది•

ప్రభుత్వము తమ ప్రభుత్వ ఉత్తర్వు నెం•494 (రెవిన్యూ (డిపార్టుమెంటు తే•18•5•92దీ ద్వారా 40,583 చ•మీ• గల వాల్తేరు క్లబ్బు భూములను విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థ తీసుకొను నిర్ణయమును సమర్థించి, భూ అధిగ్రహణ చట్టము ప్రకారము సదరు భూములను స్వాధీనము చేసుకొనుటకు అమోదము తెల్పినది•

వాల్తేరు క్లబ్బు సెక్రటరీ తమ లేఖ తే•27•10•92దీ ద్వారా టిస్•నం•1012/2కు మిగతా నష్ట పరిహారమును ఎగ్రిమెంటు ప్రకారము చెల్లించమని కోరిరి•

ఈ విషయమును క్షుణ్ణముగా పరిశీలించుట జరిగినది• భూ అదిగ్రహణము చివరిదశలో నున్నది• ప్రభుత్వము కూడా భూ అదిగ్రహణ చట్టము ప్రకారము భూములను స్వాధీనము చేసుకొనమని పర్మిషను యిచ్చినది• అందుచేత మిగతా 20శాతం నష్ట పరిహారము రూ•1,99,332/- వాల్తేరు క్లబ్బుకు తే•29•10•92దీన చెల్లించడమ్మైనది• ఈ నష్ట పరిహారము భూ అధిగ్రహణ ఎవార్డు పాస్ చేయుటకు మంజూరు చేయడమ్మైనది•

(2..)

:: 2 ::

ఈ పై అంశము ఉడా బోర్డు వారి ఆమోదము కొరకు మరియు సదరు అంశము ఖరారు చేయుట గూర్చి వుంచడమైనది.

SUBJECT NO.257 RATIFIED.